నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల

## కుమ్రం భీం ఆసిఫాబాద్

సోమవారం 6 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 6, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12


**అధ్యక్షుడికి ఆహ్వానం :** ఆసిఫాబాద్‌లో గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు భానుప్రసాద్‌కు గులాబీ కండువా కప్పుతున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి





**ప్రచారానికి వెళ్లి.. పలకరించి :** కాగజ్‌నగర్ వారసంతలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప, ప్రజా ప్రతినిధులు

**అవ్వా మీ ఓటు నాకే :** మంచిర్యాలటౌన్ : రాజీవ్‌నగర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు





**యువబలం.. గెలుపే ధ్యేయం :** క్యాతనపల్లిలోని తన స్వగృహంలో యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ బాల్క సుమన్



**పూలిచ్చి.. మాటిచ్చి.. :** సోమగూడెంలో ఎమ్మెల్యే చిన్నయ్యకు స్వాగతం పలుకుతున్న సర్పంచ్ ప్రమీలాగౌడ్

# బ్రహ్మరథం

.. మధ్యపేజీలో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు నీరాజనం

- పది నియోజకవర్గాల్లో దూసుకుపోతున్న గులాబీ సైన్యం
- మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ.. ఇంటింటికీ తిరుగుతూ..
- ఇంకా బయటికి రాలేకపోతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు

**భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గులాబీ బాస్, సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించి దాదాపు 74 రోజులు అవుతున్నది. అప్పటి నుంచి ప్రజాక్షేత్రంలోనే ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను గడపగడపకూ వెళ్లి వివరిస్తున్నారు. ప్రజా సంక్షేమానికి వందలాది పథకాలు తీసుకొచ్చిన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. పది నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేచింది మొదలు.. పడుకునే వరకు క్యాంపేయిన్‌లను జోరుగా సాగిస్తున్నారు.తాజాగా ఆదివారం అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, బాల్క సుమన్, విఠల్‌రెడ్డి, జాన్సన్ నాయక్, జోగు రామన్న, అనిల్ జాదవ్, దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కోనేరు కోనప్ప, కోవ లక్ష్మి ప్రచారం నిర్వహించారు. కాగా.. ప్రతిపక్ష పార్టీలు మాత్రం ప్రచారంలో వెనుకబడి ఉన్నాయి.

*- మంచిర్యాల, నవంబర్ 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# ఆసిఫాబాద్‌ను అగ్రస్థానంలో నిలుపుతా

## కాంగ్రెస్ 70 ఏండ్లలో చేయనిది.. మేము పదేండ్లలో చేసి చూపించాం

- పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తాం
- నియోజకవర్గంలో అన్ని వర్గాల మద్దతు ఉంది..
- ఈ ఎన్నికల్లో విజయం సాధించి తీరుతాం
- 'నమస్తే' ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి

**"గిరిజన జిల్లా ఆసిఫాబాద్‌ను** మరింత అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలపడమే నా ముందున్న లక్ష్యం. కాంగ్రెస్ 70 ఏండ్ల పాలనలో చేసిందేమీ లేదు. తెలంగాణ వచ్చిన తర్వాత కేవలం పదేండ్లలో మేము ఎంతో ప్రగతి సాధించాం. ఇచ్చిన.. ఇవ్వని హామీలను సైతం నెరవేర్చాం. ఇప్పుడు ఏ మారుమూల పల్లెకెళ్లినా అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తున్నది. ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఏ పార్టీ గెలిస్తే మేలు జరుగుతుందో ప్రజలందరికీ తెలుసు. నియోజకవర్గంలో అన్ని వర్గాల మద్దతు నాకే ఉంది. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి తీరుత.'' అని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె అనేక విషయాలు తెలిపారు.

*- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ)*

మధ్యపేజీలో






పద్మల్‌పురి కాకో ఆలయం వద్ద నృత్యం చేస్తున్న గుస్సాడీలు

# దండారి సంబురం

- పద్మల్‌పురి కాకో ఆలయంలో అట్టహాసంగా వేడుకలు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఆడబిడ్డలు
- సంస్కృతీ సంప్రదాయాల నడుమ పూజలు
- ఆటాపాటలతో మార్మోగిన గుడిరేవు తీరం
- ఆకట్టుకున్న గుస్సాడీ నృత్యాలు
- ఈ నెల 8న దర్బార్

..2లో